

దసరా శోభ

ముగిసిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

- శంకరమఠంలో శారదాంబ అమ్మవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- న్యూ రామాలయంలో ఎమ్మెల్యే కాలేరు దంపతులకు వేద ఆశీర్వచనం
- ఆలయాల్లో జరిగిన శమీ పూజలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు


శంకరమఠంలో కామదేనువు అలంకరణలో శారదాంబ


లలితాదేవిగా భువమేశ్వరీదేవి


రాజరాజేశ్వరిగా దుర్గానల్లపోచమ్మ

నల్లకుంట: జ్ఞానసరస్వతి మాత కొలువుదీరిన న్యూ నల్లకుంటలోని శ్రీ సీతారామాంజనేయ సరస్వతి దేవాలయం భక్త జనులతో పోటెత్తింది. పూర్ణహుతితో జ్ఞానసరస్వతి దేవి నవరాత్రి వేడుకలు శనివారంతో ముగిశాయి. ఉత్సవాల్లో చివరి రోజున అమ్మవారు 'శ్రీ రాజరాజేశ్వరి'అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి అభిషేకం కావించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, పద్మ దంపతులు పాల్గొన్నారు. అలాగే ఆలయ ప్రాంగణంలో గల యాగశాలలో ఆలయ అర్చక స్వాములు ఎమ్మెల్యే దంపతులచే పూర్ణహుతి కావించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అర్చక స్వాములు ఎమ్మెల్యే దంపతులకు వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జమలాపురం గోపాల్ రావు, సభ్యులతో కలిసి ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సన్మానించి మిఠాయి, ప్రసాదం అందజేశారు.

ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తా: ఎమ్మెల్యే

ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారమందిస్తానని హామీ ఇచ్చారు. చిన్న మొత్తంలో నిధులు అవసరమైతే తానే స్వయంగా వాటిని సమకూరుస్తానని చెప్పారు. పెద్ద మొత్తంలో నిధులు అవసరమైతే ప్రభుత్వ పెద్దలతో మాట్లాడతానని చెప్పారు. అలాగే సాయంత్రం శమీ పూజ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శమీ పూజ నిర్వహించారు. ఆలయ పాలక మండలి సభ్యులు మంత్రిని శాలువాతో సన్మానించి, ఆశీర్వచనాలు ఇచ్చి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఆదివారం ఉదయం అమ్మవారికి నల్లకుంట పుర వీధుల్లో రథోత్సవం నిర్వహించారు. పుర వీధుల్లో ఊరేగుతూ ఇళ్ల ముంగిళ్లకు వచ్చిన అమ్మవారిని స్థానికులు పెద్ద ఎత్తున దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకల్లో ఆలయ కార్య నిర్వాహణ అధికారిణి కె. జయంతి, పాలక మండలి ధర్మకర్తలు ఎస్. వెంకటేశ్వర రావు, ఎ. మధు కుమార్, వై. మురళీ మధుసూధన్, ఎ. మురళీ కృష్ణ, ఆర్. ఓంప్రకాష్, కె. మంజుల పాల్గొన్నారు.

శంకరమఠంలో కామదేనువుగా శారదాంబ..

దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా చివరి రోజైన శనివారం నల్లకుంట శంకరమఠంలో శారదాంబ అమ్మవారు కామదేనువుగా భక్తులకు దర్శనమిచ్చారు. వాత్సల్య రూపిణి అయిన కామదేనువు అమ్మవారిని వేలాది మంది భక్తులు దర్శించారు. భక్తుల సౌకర్యాలను మఠం అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. సాయంత్రం శమీ పూజ నిర్వహించారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం శాంకరి నాట్యస్థల్ గురువు విజయవల్లి భరద్వాజ్ శిష్య బృందం ప్రదర్శించిన సంగీత నృత్యసేవ ఆకట్టుకుంది.

రావణ దహనం

ఘనంగా అంబర్‌పేట దసరా సమ్మేళనం



అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం దసరా సమ్మేళనం నిర్వహించారు. దీనికి హాజరైన హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి కావ్య దంపతులు, మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతారావు(వీహెచ్), ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తదితరులు సమ్మేళనం కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. వీహెచ్ అతిథులతో కలిసి రావణ దహనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సేవా సమితి ప్రతినిధి డీపీ.రెడ్డి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ పార్టీల నాయకులతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. – అంబర్‌పేట


అంబర్‌పేటలో రావణ దహన దృశ్యం


దసరా సమ్మేళనంలో గవర్నర్ దత్తాత్రేయ, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మాజీ ఎంపీ వి.హనుమంతారావు, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్


గవర్నర్ దత్తాత్రేయ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తదితరులతో కలిసి రావణ దహనం ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ వీహెచ్



ఆలయం వద్ద కళాకారుల నృత్య ప్రదర్శన, అమ్మవారి పల్లకీ సేవలో భక్తులు


శంకరమఠంలో అమ్మవారి దర్శనం కోసం బారులుతీరిన భక్తజనులు


గ్రీన్ రిచ్ రెసిడెన్సీలో శమీ పూజలో పాల్గొన్న అపార్ట్‌మెంట్ వాసులు


న్యూ నల్లకుంటలో అమ్మవారి రథోత్సవం


దసరా వేడుకల్లో ఏఐసీసీ సభ్యురాలు కోట నీలిమ


సుందరయ్య పార్కులో జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న వాకర్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌గౌడ్, కాసాని ఆనంద్, కూరగాయాల శ్రీను


బాకారం బొమ్మలగుడి వద్ద రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్న పి.అనిల్‌కుమార్ యాదవ్


ముఠా జైసింహకు దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నేతలు


రాజ్యసభ ఎంపీ డా. లక్ష్మణ్‌కు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్న సాయికృష్ణాయాదవ్, నాయకులు


వివేకనగర్ ఆంజనేయస్వామి ఆలయంలో జరిగిన పూజలో ఈవో దేవానాథం, అర్చకులు వెంకటాద్రి, వేణు, భక్తులు


ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు శివముదిరాజ్


ఎమ్మెల్యే కాలేరు దంపతులకు వేద ఆశీర్వాదం అందిస్తున్న న్యూ రామాలయం వేదపండుతులు


సెంట్రల్ జోన్ అడిషనల్ డీసీపీ బి.ఆనంద్‌కు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్న మహ్మద్ అక్లాక్‌హుసేన్

ముగిసిన సాయిబాబా పుణ్యతిథి మహోత్సవాలు


సాయిబాబాను దర్శించుకుంటున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దంపతులు


బాబా సన్నిధిలో ఎమ్మెల్యే వెంకటేష్‌ను సన్మానిస్తున్న సంస్థాన్ ప్రతినిధులు

నల్లకుంట: బాగ్‌అంబర్‌పేటలోని శ్రీ షిరిడీ సాయి బాబా మంధిరంలో ఈనెల 10న ప్రారంభమైన శ్రీసాయిబాబా 106వ పుణ్యతిథి (మహా సమాధి) మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. శనివారం ఉదయం 5 గంటలకు నగర సంకీర్తన, కాకడ హారతి, అనంతరం సాయిబాబా మూల విరాట్‌కు అభిషేకం(మంగళ స్నానం) కావించి బాబాకు విశేష పూజలు కావించారు.. అనంతరం పేదలకు నిత్యాన్నదానం చేశారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో శమీపూజ చేశారు. అనంతరం సాయిబాబాకు 106 దీపాలతో అలంకరణ చేశారు. సాయంత్రం 7గంటలకు సాయినగర్ కాలనీ, ఎస్‌బీఐ కాలనీ, డీడీకాలనీలో రథయాత్ర అత్యంత వైభవంగా సాగింది. కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి దంపతులు, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ దంపతులతో పాటు బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్. గౌతంరావు తదితరులు బాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం అందజేశారు. ఆదివారం సాయంత్రం ఊయలసేవ, శేజ్ హారతితో బాబా మహా సమాధి ఉత్సవాలు ముగిశాయి.



'ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు'

చిక్కడపల్లి: విద్యార్థులను ప్రోత్సహించి వారికి ఉపరకార వేతనలను అందిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని కోనసీమ ద్రావిడ సంఘం కార్యదర్శి బండి శ్రీనివాస్ అన్నారు. శనివారం దసరాను పురస్కరించుకొని చండీహోమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు స్కాలర్‌షిప్, మెరిట్ సర్టిఫికెట్‌లు, గోల్డ్ మెడల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు బాలామణి, కామేశ్వరరావు, భాస్కర, రామచంద్ర, నరసింహశాస్త్రి, దక్షిణామూర్తి తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

ఎమ్మెల్యే ముఠా గోపాల్


కేఎం క్లినిక్ ప్రారంభించిన ఎమ్మెల్యేతో డా. అజయ్ బి మోసూరి, డా. జానకీ

చిక్కడపల్లి: నగరంలో యాంత్రిక జీవనంలో చాలామంది రోగాల బారిన పడుతున్నారని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. జవహర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన యురాలజీ, వెరికోస్ వెయిన్స్, డయాబెటిక్ కేఎం క్లినిక్‌ను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మధుమేహం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రముఖ డాక్టర్ అజయ్ మోసూరి మాట్లాడుతూ.. షుగర్, బీపీ ఉన్న వారిలో కనిపించే వెరికోస్ వెయిన్స్‌ని ఏ మాత్రం అశ్రద్ధ చేయద్దని అన్నారు. ఈ వ్యాధికి కార్పొరేట్ వైద్యం కాకుండా తక్కువ ఖర్చుతో కూడిన వైద్య సేవలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ యూరాలజిస్ట్ డా. జానకీ, లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ నాయకులు ముఠా జైసింహ, గజానంద్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

క్యాప్సిన్ క్లినిక్ ప్రారంభం..

ముషీరాబాద్: అడిక్‌మెట్ డివిజన్‌లో క్యాప్సిన్స్ క్లినిక్‌ను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఆదివారం ప్రారంభిచారు. బీఆర్ఎస్ నాయకులు ముఠా జైసింహ, డాక్టర్ సాయి విగ్నేష్, శ్యాంసుందర్, మాధవ్ అస్లాం, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి


చీరలు, దుస్తులు పంపిణీ అనంతరం కార్మికులతో కార్పొరేటర్ పావని దంపతులు

చిక్కడపల్లి: పరిసరాల పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని గాంధీనగర్ కార్పొరేటర్ ఏ.పావనివినయ్‌కుమార్ అన్నారు. గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో శనివారం దసరా కనుకగా జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు ఎస్ఎఫ్ఎలకు దుస్తులు, చీరలను ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా వారికి తగిన విధంగా సహాయం చేయాలన్నారు. అప్పుడే వారు మరింత అంకితభావంతో పనిచేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు రత్నసాయిచంద్, శ్రీకాంత్, ఉమేష్, సత్తిరెడ్డి, ఆకుల సురేందర్, ప్రకాష్ యాదవ్, ఆనంద్‌రావు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

రతన్ టాటాకు నివాళి


రతన్ టాటా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రొ. జి.వెంకటేశ్వరరావు

నల్లకుంట: శ్రీనివాస రంగాచార్య స్వామి వివేకానంద కేంద్రం, ఏవీవోపీఏ, వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 301, ఆర్యవైశ్య సంఘం సంయుక్తాధ్వర్యంలో ఆదివారం నల్లకుంటలో ప్రముఖ పారిశ్రామిక వేత్త, టాటా సంస్థల గౌరవ చైర్మన్ దిగ్గజం రతన్ నావెల్ టాటా(86) సంతాప సభ నిర్వహించారు. సెలెక్ట్ మోటార్స్(టాటా గ్రూప్స్) సీఈవో విజయ భాస్కర్ రావు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యూఎస్‌వో ప్రాజెక్ట్ ఎన్ ఔరేటర్, ప్రొఫెసర్ జి. వెంకటేశ్వరరావు అక్కడ ఏర్పాటు చేసిన టాటా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీఈవో విజయ భాస్కర్‌రావు, ప్రతినిధులు పల్లెర్ల రమేష్, అర్జున్‌రావు, రాజనాల ఔరోరా, స్వయం సేవక్ సంఘ్ బీఎస్. శర్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.హరినాథ్ రెడ్డి, భూదాన్ సాగర్‌రెడ్డి, దేవిరెడ్డి విజితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు మృతి

కాచిగూడ: రైలు ఢీకొని గుర్తుతెలియని మహిళ మృతి చెందిన సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని మహిళ (55) జామై ఉస్మానియా – ఆర్ట్స్ కాలేజీ రైల్వే స్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మృతి చెందింది. మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో వ్యక్తి మృతి

రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం... చార్మినార్, ఫరూఖ్‌నగర్ ప్రాంతానికి చెందిన మన్యం సైదులు (33) ఫలక్‌నుమా – శివరాంపల్లి రైల్వే స్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.